**పోలీస్ కమీషనర్ కార్యాలయము, విజయవాడ సిటీ**

**పత్రికా ప్రకటన** **తేది.20.12.2021**

**<u>నమ్మకంగా ఉండి మోసం చేయాలనే ఉద్దేశ్యంతో పథకం ప్రకారం నగదుతో పరారైన నిందితుడు మరియు సహకరించిన ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసిన వన్‌టౌన్ పోలీస్.</u>**

***నిందితుల వద్ద నుండి రూ.1 కోటి 33 లక్షల నగదు స్వాధీనం***

ది.01.12.2021వ తేదీన విజయవాడ, వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శివాలయం వీధిలోని పంచుమర్తి సుబ్రహ్మణ్య గోల్డ్ షాపు నడుపుతుండగా వారి షాపుకు సంబంధించిన రూ.1 కోటి 64 లక్షల 50 వేలు తనకు తెలిసిన గండి కోట ఫణీంద్ర, సుంకర రామాంజనేయులు మరియు బేలు శ్యామ్‌లకు ఇచ్చి పంపగా మార్గం మధ్యలో కొంత మంది వ్యక్తులు వారు వెళ్ళుతున్న కారుకు ట్రబుల్ వచ్చిందని గండికోట ఫణీంద్ర కారు ప్రక్కన అపినాడు ఇంతలో గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు బైకుపై వచ్చి వారితో గొడవ పెట్టుకొనుచుండగా, కారు దిగి సుంకర రామాంజనేయులు మరియు బేలు శ్యామ్‌లు సదరు బైకుపై వచ్చిన వ్యక్తులతో మాట్లాడుతుండగా, ఫణీంద్ర కారులోని నగదుతో సహా అక్కడ నుండి పారి పోగా, బైకుపై వచ్చిన ఇద్దరు వ్యక్తులు కూడా కారుతో పాటు పారిపోవడం జరిగింది.

జరిగిన సంఘటనపై మేనేజర్ అయిన గోలి రాధాకృష్ణ గారు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు క్రైమ్.నెం.521/2021 సెక్షన్ 406, 420, 120(బి) ఐ.పి.సి. క్రింద కేసునమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగింది. ఈ క్రమంలో విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా టాటా, ఐ.పి.ఎస్., గారు జరిగిన నేరంపై ప్రత్యేక దృష్టి పెట్టి నేరానికి పాల్పడిన నిందితులను త్వరగా పట్టుకోవాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. పోలీస్ కమీషనర్ గారి ఆదేశాల మేరకు వెస్ట్ జోన్ డి.సి.పి. శ్రీ కె.బాబురావు గారి పర్యవేక్షణలో వెస్ట్ ఏ.సి.పి. డా॥ కె.హనుమంతరావు గారు వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ శ్రీ పి.వెంకటేశ్వర్లు గారు, ఎస్.ఐ.లు శ్రీ జి.శంకరరావు గారు, శ్రీ ఆర్.వి.ఎన్.మూర్తి మరియు వారి సిబ్బంది ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలుగా ఏర్పడి దర్యాప్తును చేపట్టి ఈ కేసుకు సంబంధించిన ఆరుగురు నిందితులను వివిధ ప్రాంతాలలో అరెస్ట్ చేసి వారి వద్ద నుండి చోరీ సొత్తు ***రూ.1 కోటి 33 లక్షల నగదు*** స్వాధీనం చేసుకోవడం జరిగింది.

**<u>నిందితుల వివరాలు:</u>**

1) గండికోట ఫణీంద్ర బాబు(24), చిన్నకాకాని, మంగళగిరి, గుంటూరు జిల్లా.
2) నక్క శివ నాగరాజు అలియాస్ శివయ్య(28), పాత మంగళగిరి, గుంటూరు జిల్లా.
3) అలవాల సాయిబాబు(31), తెనాలి, గుంటూరు జిల్లా.
4) తాడిశెట్టి భావన్నారాయణ(33), చిన్నకాకాని, మంగళగిరి, గుంటూరు జిల్లా.
5) వేల్పూరి అంకమరావు(20) గాంధీబొమ్మ సెంటర్, పొట్టూరు, గుంటూరు జిల్లా.
6) గుర్రం అజైయ్‌కుమార్(37), చిన్నకాకాని, మంగళగిరి, గుంటూరు జిల్లా.

**<u>నేరం చేసిన విధానం:</u>**

పై నిందితులలో ఫణీంద్ర బాబు ఫిర్యాది అయిన గోలి రాధాకృష్ణకు బాగా తెలిసినవాడు, మరియు తనకు పనులలో చేదోడుగా మరియు డ్రైవర్‌గా నమ్మకంగా ఉండేవాడు, చాలా సార్లు వివిధ ప్రాంతాలకు బంగారు కొనుగోలు అమ్మకాల విషయంలో కారు డ్రైవర్‌గా వచ్చే వాడు మరియు ఫిర్యాది ఊరు వాడు కావడంతో అతన్ని పూర్తిగా నమ్మడం జరిగింది. ఈ క్రమంలో ది.25.11.2021వ తేదీన విజయవాడ నుండి ఎపి07డిటి0200 నంబరు గల కారులో చెన్నైయికి నగదును సుంకర రామాంజనేయులు మరియు బేలు శ్యామ్‌లతో కలసి బయలు దేరగా నిందితుడు అయిన ఫణీంద్ర పథకం ప్రకారం ఎలా గైనా కారులోని నగదును దొంగిలించాలనే ఉద్దేశ్యంతో ముందుగా తన స్నేహితులు అయిన నక్క శివ నాగ రాజు, అలవాల సాయిబాబు, తాడిశెట్టి భావన్నారాయణ, వేల్పూరి అంకమరావు, గుర్రం అజైయ్‌కుమార్‌లతో పథకం రచించి, ది.26.11.2021వ తేదీన సుమారు రాత్రి సమయంలో 02.00 గంటల నుండి 02.30 గంటల సమయంలో కావలి చేరుకునే

*(మిగతాది తరువాత పేజీలో....)*

సరిక పథక రచనలో భాగంగా నిందితుడు వారు ప్రయాణం చేస్తున్న కారు ట్రబుల్ వచ్చిందని ఫణీంద్ర కారును రోడ్డు ప్రక్కన ఆపగా ఎపి16జెడ్‌హెచ్‌టి ఆర్0669 నంబరు గల బైకుపై నక్క శివనాగ రాజు, వేల్పూరి అంకమరావు ఇద్దరు సదరు కారు ఆగిన ప్రాంతానికి వెళ్ళి కారును బైకుతో గ్రుద్దగా కారులోని సుకర రామాంజనేయులు మరియు బేలు శ్యామ్‌లు కారు దిగి వారితో మాట్లాడుతుండగా వారిద్దరు గొడవ పడుతున్నట్లుగా నటించగా, ఫణీంద్ర నగదు గల కారుతో అక్కడ నుండి పారిపోవడం జరిగింది.

**<u>నేరం చేధించిన విధానం:</u>**

నేరం జరిగినట్లు వచ్చిన ఫిర్యాదుపై వెంటనే విజయవాడ నగర పోలీస్ కమీసనర్ గారి ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి అన్ని కోణాలలో విచారణ చేపట్టగా, నగదుతో పారిపోయిన గండికోట ఫణీంద్ర బాబు గురించి పోలీస్ బృందాలు నేరం జరిగిన తీరును విశ్లేషించి తన ఊరు అయిన మంగళగిరి పరిసర ప్రాంతాలలో బృందాలు ఒకరి నొకరు సంప్రదించుకొనుచూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి ప్రత్యేక బృందాలు ద్వారా గండికోట ఫణీంద్ర బాబు కదలికల మీద నిఘా పెట్టి నిందితుడిని పట్టుకోవడంతో పాటు తనకు సహకరించిన నక్క శివ నాగరాజు, అలవాల సాయి బాబు, తాడిశెట్టి భావన్నారాయణ, వేల్పూరి అంకమరావు, గుర్రం అజైయ్‌కుమార్‌లను కూడా అరెస్ట్ చేసి చోరీ సొత్తును స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ కేసు ఇంకా దర్యాప్తు కొనసాగుతుంది నిందితులను పోలీస్ కష్టడీకి తీసుకుని విచారించవలసి ఉన్నది.

**<u>స్వాధీనం చేసుకున్న చోరీ సొత్తు:</u>**

1) ***రూ.1 కోటి 33 లక్షల నగదు***

పై కేసు దర్యాప్తులో భాగంగా నిందితుడిని గుర్తించి అరెస్ట్ చేయడంలో చురుగ్గా వ్యవహరించి విధి నిర్వహణలో ప్రతిభ చూపిన పోలీస్ అధికారులు మరియు సిబ్బందిని విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా టాటా, ఐ.పి.ఎస్., గారు అభినందించడం జరిగింది.

-- xx --